RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 బుధవారం07 ఆగస్టు2024

Digital Edition

## అర్హులందర్నీ రుణ విముక్తుల్ని చేస్తాం

**మన సాక్షి గొంతుక డెస్క్**



గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఓఆర్ఆర్ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయినప్పటికీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ద్వారా రాజకీయ లబ్ధి పొందలేరని వ్యాఖ్యానించారువరంగల్ డిక్లరేషన్లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోంది. ఎన్ని కష్టాలున్నా ఈ అంశంలో ముందుకెళ్తున్నాం. ప్రతిపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం. మూడు విడతల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పాస్బుక్ లేకపోయినా.. తెల్లకార్డు ద్వారా రుణమాఫీ చేస్తున్నాం. రుణాలు మాఫీ కాకపోయినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సాంకేతిక కారణాల వల్ల 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. పొరపాట్లు సరిచేసి అర్హులందర్నీ రుణ విముక్తుల్ని చేస్తాం. ఆగస్టు 15న రూ.2 లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని వైరాలో సీఎం రేవంత్రెడ్డి ప్రారంభిస్తారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కొనసాగుతోంది" అని తుమ్మల వెల్లడించారు.

## యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు



**మన సాక్షి గొంతుక డెస్క్**

ప్రపంచస్థాయి టెక్ దిగ్గజ సంస్థలను, పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడమే లక్ష్యంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆయన యూట్యూబ్ సీఈవో నీల్ మోహన్, గూగుల్ ఏపీఏసీ హెడ్ సంజయ్ గుప్తాలతో వర్చువల్గా సమావేశమయ్యారు. రాష్ట్రంలో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటుపై వారితో చర్చించినట్లు చంద్రబాబు 'ఎక్స్' వేదికగా ప్రకటించారు.వారిద్దరితోనూ ఆన్లైన్ వేదికగా భేటీ కావడం ఆనందంగా ఉందని సీఎం పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నైపుణ్యాభివృద్ధి, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్లను ప్రోత్సహించేందుకు స్థానిక భాగస్వాముల సహకారంతో ఈ అకాడమీ ఏర్పాటుపై చర్చించినట్లు తెలిపారు. అలాగే, ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయబోయే మీడియా సిటీకి సాంకేతిక సహకారం అందించే అవకాశాలపైనా వారితో చర్చించినట్లు పేర్కొన్నారు.

## హైదరాబాద్లో ఆర్సీజియం విస్తరణకు ఒప్పందం

**మన సాక్షి గొంతుక డెస్క్**



తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రతినిధి బృందం మరో కంపెనీతో అవగాహన కుదుర్చుకుంది. అసెట్ మేనేజ్మెంట్ టెక్నాలజీ సర్వీసెస్, అడ్వాన్స్డ్ డేటా ఆపరేషన్స్లో ప్రముఖ కంపెనీ ఆర్సీజియం హైదరాబాద్లోని తమ కంపెనీని విస్తరించడానికి అంగీకరించింది.

ఆర్సీజియం సీఈఓ గౌరవ్ సూరి , ఇతర ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర అధికారుల బృందం జరిపిన చర్చల్లో ఈ మేరకు ఒప్పందం కుదిరింది. ఆర్సీజియం అంతర్జాతీయంగా బయటి దేశాల్లో మొదటి శాఖను హైదరాబాద్లోనే ఏర్పాటు చేసింది. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అందిస్తున్న సహకారంతో తమ సేవలను మరింతగా విస్తరిస్తున్నట్టు కంపెనీ ప్రకటించింది. అంతర్జాతీయ స్థాయిలో కావలసిన సదుపాయాలకు అనుగుణంగా హైదరాబాద్లోని గొప్ప టాలెంట్ ఫోర్స్, సహజ రీతిలో ఉండే లొకేషన్, నైపుణ్యం కలిగిన స్థానిక ఉద్యోగుల లభ్యత కారణంగా అంకితభావంతో హైదరాబాద్లో డాటా సొల్యూషన్ సర్వీసులను అభివృద్ధి పరుస్తున్నామని గౌరవ్ సూరి తెలిపారు.వచ్చే రెండేళ్లలో హైదరాబాద్లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్ బ్లాక్స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్మెంట్ మద్దతుతో ఆర్సీజియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది.ఆర్సీజియం తన సేవలను విస్తరణ చేపడుతున్నందుకు ముఖ్యమంత్రి కంపెనీ ప్రతినిధులను అభినందించారు. కంపెనీకి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. తెలంగాణలో ఐటీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

## ఆలయాల ఉద్యోగులు బదిలీ

**మన సాక్షి గొంతుక డెస్క్**



రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల్లో సాధారణ బదిలీలను ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్జేసీ(6ఎ), డీసీ (6బి), ఏసీ (6సి) హెూదా కలిగిన దేవాలయాలకు చెందిన ఉద్యోగులలో ఒకే చోట నాలుగేళ్లుగా విధులు నిర్వహిస్తున్న వారిలో 40 శాతం వరకే స్థానచలనం కలిగించాలన్నదే దేవాదాయశాఖ యోచన. ఇందులో భాగంగానే ప్రముఖ ఆలయాల్లో సుదీర్ఘ కాలంగా ఒకేచోట పనిచేయడంతో అవినీతి, అక్రమాల ఆరోపణలను కొందరు ఉద్యోగులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆలయాల్లో ఉన్న అధికారులు, ఉద్యోగులను బదిలీ చేస్తే అవినీతి, అక్రమాలను రూపుమాపవచ్చని సర్కారు బదిలీల ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఆర్జేసీ హెూదా గల యాదాద్రి, భద్రాచలం, వేములవాడ ఆలయాల ఉద్యోగులు బదిలీ అయ్యారు. యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నుంచి 65 మంది ఉద్యోగులు కౌన్సిలింగ్ కు హాజరు కాగా, 26 మంది ఉద్యోగులు బదిలీ అయ్యారు.

## అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు

**మన సాక్షి గొంతుక డెస్క్**



తెలంగాణలో వచ్చే ఐదేళ్లలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు హుజూర్నగర్ పట్టణంలోని రామస్వామిగుట్టలోని హౌసింగ్ కాలనీని పరిశీలించిన అనంతరం ఉత్తమ్కుమార్రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... గత 10 ఏళ్లుగా హౌసింగ్ రంగాన్ని గత బీఆర్ఎస్ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. 2 బీహెచ్ కే హౌసింగ్ స్కీమ్ చుట్టూ ఒక హైప్ క్రియేట్ చేయబడిందని, వాస్తవానికి అది ఒక అభూత కల్పన అన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఇళ్లులేని ప్రజలను మోసం చేసిందని, వాటిని పంపిణీ చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన బలహీన వర్గాల ఇళ్ల ప్రాజెక్టులను కేసీఆర్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు.హుజూర్నగర్ పట్టణంలో 2,160 యూనిట్లతో ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టును 2013-14లో తాను కాంగ్రెస్కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యతనిస్తోందని ఉత్తమ్కుమార్రెడ్డి అన్నారు. ఈ పథకం కింద ఒక్కో నియోజకవర్గంలో కనీసం 3,500 ఇళ్ల చొప్పున రూ.22వేల కోట్లతో మొత్తం 4.5 లక్షల ఇళ్లను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ ఇళ్లు 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్సి రూఫింగ్, వంటగది, టాయిలెట్తో ఉంటాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో గృహ నిర్మాణ పథకానికి రూ.7,740 కోట్లు కేటాయించారు. ఇంకా, భూమిని కలిగి ఉన్న అర్హులైన వ్యక్తులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వర్గాలకు చెందిన వ్యక్తులు రూ.6 లక్షలు అందుకుంటారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) వంటి కేంద్ర గృహ నిర్మాణ పథకాల్లో కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

## చంద్రబాబు ఏం సాధిస్తారు?.

### మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి



**మన సాక్షి గొంతుక డెస్క్**

దాడిలో గాయపడిన వైఎస్సార్సీపీ కార్యకర్తలిద్దరినీ మంగళవారం సాయంత్రం విజయవాడ ఆస్పత్రిలో జగన్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.నవాబ్పేటలో ప్లన్ ప్రకారమే కర్రలతో కొట్టారు. సుమారు 20 మంది కలిసి దాడి చేశారు. ఇలాంటి ఘటనలతో చంద్రబాబు ఏం సాధిస్తారు?. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిమ్మల్ని ఆదుకుంటూ వచ్చాడు. కానీ, ఇప్పుడు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపు తప్పింది. చివరకు.. మహిళలు, చిన్నారులపైనా అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఇష్టం వచ్చినట్లు దాడులు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరిస్తున్నా.. దాడులు ఆపాలి. ఇప్పటికైనా గవర్నర్ జోక్యం చేసుకోవాలి.

గ్రామస్థాయి నుంచి భయానక పరిస్థితి కల్పిస్తున్నారు. ఈ అరాచకాలను రాజకీయ పక్షాలకు వివరించాం. జాతీయ స్థాయి నాయకుల దృష్టికి తీసుకెళ్లాం. ఇప్పుడు గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం. హైకోర్టుకు.. అవసరమైతే సుప్రీం కోర్టు దాకా వెళ్తాం.ప్రజల్లో కొత్తగా ప్రభుత్వం మీద వ్యతిరేకతకు కాస్తో కూస్తో టైం పడుతుంది. కానీ, చంద్రబాబు మీద వ్యతిరేకత చాలా వేగంగా పెరిగిపోతోంది. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి పాలన మీద దృష్టి పెట్టడం లేదు. మేనిఫెస్టోలో హామీల్ని నెరవేర్చడం లేదు. దాడుల్ని ప్రోత్సహిస్తున్నారు. స్కూళ్లు, ఆస్పత్రుల్ని నిర్వీర్యం చేస్తున్నారు. రైతులకు పెట్టుబడి సాయం చేస్తానని మోసం చేశారు. పిల్లలను, అక్కాచెల్లెమ్మలను, తల్లులను.. ఇలా అందరినీ మోసం చేస్తున్నారు. పిల్లలు చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు... ఇవేవీ జాప్యం కాలేదు.

## ఘనంగాజయశంకర్ జయంతి ఉత్సవాలు

**మన సాక్షి గొంతుక న్యూస్/ సుల్తానాబాద్**




సుల్తానాబాద్ పట్టణ స్థానిక స్వర్ణకార సంఘ భవనంలో తెలంగాణ సిద్ధాంతకర్త, అలుపెరుగని యోధుడు, తెలంగాణ కొరకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు పోలాస సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల రాజమౌళి, కోశాధికారి కనపర్తి భాస్కరాచారి, ఉపాధ్యక్షులు కందుకూరి ఈశ్వరాచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలాస ప్రదీప్ కుమార్, తిప్పర్తి తిరుపతి కందుకూరి లచ్చన్న, వంగల శ్రీనివాస్, బెజ్జంకి రవీందర్,పెంధోట కనకాచారి, తిప్పర్తి రవీందర్, పెందోట పృథ్వి, చిలుముల వెంకటస్వామి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పరామర్శ

**మన సాక్షి గొంతుక ప్రతినిది దూల్మిట్ట మండలం.**



జనగామ జిల్లా దూల్మిట్ట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కోల సాయిలు తండ్రి ఇటీవల మరణించిన సందర్భంగా, జనగామ డిసిసి అధ్యక్షులు, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, చేర్యాల మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి లు,తోర్నాల గ్రామానికి విచ్చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, పరామర్శించారు.

అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు తుషాలపురం బాలయ్య ఇంటి వద్ద కార్యకర్తల బాగోగులు,మరియు అక్కడికి వచ్చిన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజా పాలనలో ఎవరికి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**ఆగస్ట్ 6 మన సాక్షి గొంతుక**



ఆత్మకూరు మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో తెలంగాణ ఉద్యమ కారుడు కొత్తపల్లి జయ శంకర్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి తన జీవితాన్ని అర్పించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయ శంకర్ అని అన్నారు,తెలంగాణ ఉద్యమంలో వివిధ రంగాల మేధావులను,డాక్టర్లను ఉద్యోగులను,వ్యాపారులను యువతను,విద్యార్థులను ఒక్క తాటిపై తీసుకొని వచ్చిన ఘనత ఒక్క జయ శంకర్ కే దక్కుతుంది అని అన్నారు, ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు బహుకరించారు,ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎం పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య,వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య,ఉపాధ్యాయులు సుధాకర్,విష్ణు,యాసిన్, లలిత,సంతోష,మహేశ్వరి, సంధ్య,ఆదర్శ,మాధవి,శైలజ, గంగా,కృష్ణవేణి,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు .

# కొత్తపల్లి జయశంకర్ జయంతి.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటి చెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరం,తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారికి బచ్చన్నపేట చౌరస్తాలోని జయ శంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షుడుఇర్రి రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి స్వప్న సాగర్ గౌడ్, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ షబ్బీర్, సీనియర్ నాయకులు సిద్ధిరామిరెడ్డి, గంధ మల్ల నరేందర్ , ఉపేందర్ రెడ్డి,బిఆర్ఎస్ జిల్లా, మండల గ్రామ శాఖ, మండల సోషల్ మీడియా కన్వీనర్ కరుణాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు .

# మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

**ఆగస్టు 6 మన సాక్షి గొంతుక**

ఆత్మకూర్ (యం)మండలం మొరిపిరాల గ్రామంలో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి ఎమ్మార్పీఎస్, మాదిగ యూత్,ఉపకుల నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముప్పిడి స్వామి మాదిగ సమన్వయం చేయగా ముఖ్య అతిథు లుగా ఎమ్మార్పియస్ జిల్లా సమన్వయ కర్త యం యస్ పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేయడం జరిగింది అని యస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అనేది మాదిగ మరియు ఉపకులాల ఆకాంక్ష మంద కృష్ణ మాదిగ సుధీర్ఘ పోరాట ఫలితంగా ఆగస్టు 01 న సుప్రీం కోర్టు ద్వారా యస్సీ ల వర్గీకరణ న్యాయ బద్దమైనదని తీర్పునివ్వడం పీడిత వర్గాల జీవితాలకు కొత్త మలుపు అని ఈ వర్గీకరణ ద్వారా యస్సీ లలో ఉండే 59 ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన ప్రకారంగా న్యాయం జరుగుతుందని అన్నారు అంతే కాకుండా సబ్బండ కులాల కొరకై అనేక సంక్షేమ పథకాలు సాధించి పెట్టిన ఘనత మంద కృష్ణ మాదిగ కు ఉందని స్పష్టం చేశారు. ఈ 30 ఏళ్ల వర్గీకరణ పోరాటంలో అమరులైన అమరవీరులకు ఇది అంకితమని మాట్లాడారు అంతేగాక ఈ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎమ్మార్పీఎస్ కు అండ దండలుగా ఉన్న సబ్బండ వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, దండోరా ఉద్యమం లో మొరిపిరాల గ్రామం కీలక భూమిక పోషించిందని అన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోయం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు ముప్పిడి మహేష్ మాదిగ,ముప్పిడి సాయిలు మాదిగ,ముప్పిడి నర్సయ్య మాదిగ,ఉపకులాల నాయకులు ఇంద్రపల్లి రవి బైండ్ల,ముప్పిడి శివ మాదిగ, ముప్పిడి అఖిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# నేడు చేనేత దినోత్సవం

## పద్మశాలి నాయకులు కదలిరండి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కలెక్టరేట్ ఆఫీస్ వద్ద వరకు పద్మశాలి నాయకుల ఆధ్వర్యంలో, బుధవారం రోజున ఉదయం 9 గంటలకు జరుగుతున్న ర్యాలీకి బచ్చన్నపేట మండల పద్మశాలి నాయకులు ప్రజలు కదిలి రావాలని , సిద్దేశ్వర సిల్క్ సొసైటీచైర్మన్ బేతి విమల కృష్ణమూర్తి, కార్యదర్శి గణపురం నాగేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం రోజున జాతీయ చేనేత కార్మిక దినోత్సవం సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతున్నామని అన్నారు. అలాగే కలెక్టరేట్లో జరిగే సమావేశానికి అందరూ హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు పాణికంటి జనార్దన్ పాల్గొన్నార, గోల్డ్ శ్రీహరి మంగళపల్లి సత్యనారాయణ వల్లాల శ్రీనివాస్ వేముల వెంకటేశం మచ్చ నరేందర్ ,మంగళపల్లి కృష్ణమూర్తి ,గుండ కేశవులు, గడ్డం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనిపోచన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇప్ప పద్మ కు పోతుల రాములు యాదవ్ 25 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులు 500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు, ఈ కార్యక్రమంలో కోక్కల కొండ బాబు, శ్రీపతి అనిల్ ,జూల కృష్ణ ,దొమ్మాట వెంకటేష్, కోక్కలకొండ లింగం, పాల్గొన్నారు.

# కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి**
**బచ్చన్నపేట మండలం.**




జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద, గ్రామ సెక్రెటరీ భరత్ కిషోర్, ఆధ్వర్యంలో,ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటి చెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరం,తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారి ఫోటోకు దండ వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో, విద్యార్థులు. ఉపాధ్యాయులు,సిద్దయ్య, కారోబార్ ఎర్రొజు శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ రజిత, ఆశ వర్కర్ అనిత, గ్రామపంచాయతీ సిబ్బంది, మానేపల్లి బాల్ రాజు, ఇజ్జగిరి కిష్టయ్య, బూసరాజు శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళులు

**ఆగస్టు 6 మన సాక్షి గొంతుక**



ఆత్మకుర్ (ఎం)మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ లోకేశ్వర్ రెడ్డి,ఏపీవో రమేష్,టెక్నికల్ అసిస్టెంట్ యాదిరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్, అటెండర్స్ సోమన్న తదితరులు పాల్గొన్నారు,

# పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలి

## న్యాయపరమైన డిమాలను నెరవేర్చాలని కార్మికులు ఆందోళన

## లిమంచాల విజయ్ కుమార్ ఎం ఆర్ పిఎస్ మండల అధ్యక్షులు

## సేఫ్టీ కిట్లు పరికరాలు... వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్.




మున్సిపాలిటీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని పారిశుద్ధ్య కార్మికుల గోడు ప్రభుత్వానికి ఎందుకు పట్టడం లేదని మంచాల విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీ అంబేద్కర్ ఎదుట పారిశుద్ధ కార్మికులు డిమాండ్లను నెరవేర్చాలని ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....పట్టణంలోని ప్రతి వార్డులో ప్రతి ఉదయం పారిశుద్ధ్య కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టనిదే రోజులు గడవడం లేదని అన్నారు. సుమారు గత 20 నుంచి 30 సంవత్సరాల వరకు పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయడం లేదని ప్రశ్నించారు. ఇతర ప్రభుత్వ విభాగాల్లో మాత్రం 15 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకుంటే వారిని రెగ్యులర్ చేస్తారని, కానీ ఎవరూ చేయని పారిశుద్యా పనులను చేస్తున్న కార్మికులను ప్రభుత్వం ఎందుకు చులకనగా చూస్తుందని ప్రశ్నించారు. మున్సిపల్ నుండి మొదలుకొని ప్రతి ప్రభుత్వ కార్యక్రమాలకు, అధికార పార్టీ రాజకీయ నేతల కార్యక్రమాలకు సైతం పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల గోడును, ఆరోగ్యాన్ని సైతం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఎప్పటికప్పుడు వారికి ఆరోగ్య వైద్య పరీక్షలు చేయించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయాల్సి ఉన్నప్పటికీ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.సంవత్సరంలో అవసరమైన యూనిఫాంలో, షూస్, చేతికి గ్లాస్ లను పంపిణీ చేయడం లేదన్నారు. మురికి కాలువలో చెత్తను తీయడానికి, రోడ్ల పై చెత్తను తొలగించడానికి అవసరమైన పరికరాలను సైతం ఇవ్వడం విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పలువురు కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచాల బాలరాజ్ విలేజ్ ప్రెసిడెంట్ మంచాల కృష్ణ మండలం సెక్యూరిటీ జొన్నాడ ప్రశాంత్ మండలం వైస్ ప్రెసిడెంట్ మున్సిపల్ కార్మికులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ రాష్ట్రం వయనాడ్ వరద బాధితులకు ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**




జిల్లా కేంద్రంలోని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం వయనాడ్ లో తీవ్ర వర్షం వలన అక్కడి ప్రజలు అతలాకుతలమై తీవ్ర ఇబ్బందులు పడుతూ అనేకమంది ప్రజలు చని పోవడం అక్కడ ఉన్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ చేపట్టి వారికి అండగా ఇక్కడి విద్యార్థుల వద్ద విరాళాలు సేకరించి దాదాపు 7000 రూపాయలు సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా విరివిగా విరాళాలు ఇచ్చినటువంటి విద్యార్థులకు దాతలకు ధన్యవాదాలు తెలుపారు.ఈ విరాళాలను ఎస్.ఎఫ్.ఐ మాజీ నాయకులు జిల్లా గైడ్ కనకారెడ్డి కి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం,జిల్లా ఉపాధ్యక్షురాలు దసగాని ఉమా,జిల్లా నాయకులు ఆర్య ,మురళి,రాజేష్,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

# జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలను నిర్వహించారు.విశ్వబ్రాహ్మణ సంఘం మరియు జనగామ జిల్లా కవులు కళాకారులు రచయితల సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ గారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జనగామ జిల్లా కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు సాంబాచారి మాట్లాడుతూ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రభుత్వం గుర్తించాలని,గడిచిన ప్రభుత్వం పదేళ్లలో సార్ కు సరైన గౌరవం ఇవ్వలేదని,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా వారి సేవలను గుర్తించి తెలంగాణ జాతిపితగా మరియు సార్ విగ్రహాన్ని ట్యాంక్ బండిమీద ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రభుత్వం అధికారికంగా జయశంకర్ సార్ జయంతి,వర్ధంతి వేడుకలను నిర్వహించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు సరబోజు రాజు,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మద్దోజు గంగాభవాని,కవులు కళాకారులు రచయితల సంఘం తరపున గుడిగందుల కృష్ణ,ఐలా సోమ నరసింహ చారి,పెట్లోజు సోమేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

## ఆయన జీవితం యువతకు ఆదర్శం

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

తెలంగాణ సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం నాడు జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాధనకై తొలి,మలి దశ ఉద్యమంలో ఆయన పాత్ర చాలా కీలకమని,ఆయన జీవితం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని,తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన కృషి ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఆయన కన్న కలల దిశగా జిల్లా అభివృద్ధికి అధికారులందరు అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు.అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డిఓ కొమురయ్య,ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సిద్ధాంతకర్త,తెలంగాణ దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్ సార్

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నాముని పావని కుమారి

## జిజెసి (ధర్మకంచ) లో ఘనంగా జయశంకర్ సర్ జయంతి ఉత్సవం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించి,రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయులు,తెలంగాణ సిద్ధాంతకర్త,తెలంగాణ దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల(దర్మకంచ) ప్రిన్సిపాల్ శ్రీమతి నాముని పావని కుమారి అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు మరియు మాజీ ఉపకులపతి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి ఉత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సర్ జయంతి ని మనం గర్వంగా నిర్వహించుకోవడం గొప్ప విషయం అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలను వేసి వారి విధానాలను అధ్యాపక బృందం అనుసరించి సమాజం లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచన చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.